## కాలమ్ దాటని కథ

కొత్త గేదె పాలు తీయబోతే పాపమ్మను గేదె కాలితో తన్నింది. ఆమెకు కోపం వచ్చి బడితెతో దాన్ని కొమ్ములమీద చావ బాదింది.

గేదె ఆ బాధకు తాళలేక పలుపు తెంచుకొని ఎగిరి కొమ్ములతో పాపమ్మను గుండెల్లో కుమ్మింది.

అంతే! పాపమ్మ మ్రాను విరిగి పడ్డట్టు నేల కూలి, మళ్ళీ లేవలేకపోయింది.

తరువాత ఆమె మంచంలో ఓ వారం వుండి హరీ మంది.

పాపమ్మ పోయిందని తెలిసి బంధుజనమంతా వచ్చారు. అంత్యక్రియలయ్యాయి. అందరూ వెళ్ళిపోయినా నలుగురు యువకులు మాత్రం అలాగే వుండిపోయారు.

అందరూ వెళ్ళినా ఇంకా ఆ నలుగురూ ఎందుకున్నారో అర్థంకాక పాపమ్మ అల్లుడు అమరయ్య తికమకపడ్డాడు.

## సమస్యకు పరిష్కారం




ఆ నలుగురూ చీకటిపడ్డా పోకపోవటంతో, "మీరేదో పనివుండి వున్నట్లున్నారు! చెప్పండి పర్వాలేదు!" అన్నాడు అమరయ్య.

"నువ్వు చాలా అదృష్టవంతుడివోయ్! మీ అత్తగారులేరు! ఇన్నాళ్ళకు నీ కష్టాలు గట్టెక్కాయి!" అన్నాడొకడు.

"కాస్త మా సమస్యా తీర్చుకోడానికే నీ కోసం వేచివున్నాము!" అన్నాడు మరొకడు. అమరయ్యకు విషయం అర్థం కాలేదు. చివరికి అతని వాలకం అర్థం చేసుకున్న వాళ్ళు "ఏం లేదు! నీ గేదె అమ్మినా సరే..లేక..ఓ వారం అరువు ఇచ్చినాసరే!" అన్నారు వాళ్ళు.

—ఎం.డి. సౌజన్య

వికృతంగా అసహ్యంగా కూడా ఉంది.

మూర్తి, పర్మిషన్ తీసుకొని పల్కరిస్తే చూసింది. కొద్దిసేపు చూసింతరువాత గుర్తించింది. కాని మాటాడేందుకు నోరు పెగల్లేదు. కళ్ళవెంట నీరు మాత్రం ధారగా కారింది.

శాలినిని ఆ స్థితిలో చూసిన మూర్తికి జాలి కలగలేదు.

మూర్తిని.శాలిని అసహ్యించుకుని ఊసిన క్షణం గుర్తుకొచ్చి పిచ్చివాడయ్యాడు, పైగా "శాలినీ" అని పిలిచి,

"ఇప్పుడు సృష్టిలో ఉన్న ప్రతి జీవి నిన్ను చూస్తే అసహ్యించుకొని, దూరంగా పారిపోతుంది. అద్దం తీసుకొస్తాను. ఒకసారి నిన్ను నువ్వు చూసుకో. నేను మాత్రం ఇప్పుడు నీకంటే చాలా అందంగా ఉన్నాను. ఆరోగ్యంగా ఉన్నాను. అయినా నువ్వు ఇప్పుడు నన్ను చూసావుగా!

నేనన్నది నిజమేనని, నీకు తెల్సే ఉంటుంది.

ఆఁ! మరిచాను. నీకు హైద్రాబాదు నుంచి ఒక మంచి ప్రజంటేషను తెచ్చాను. నువ్వీ స్థితిలో ఉన్నానని ఇవ్వకుండా వెళ్ళడం మిత్రద్రోహమవుతుంది. అందుకే ఇచ్చి.నీ కళ్ళలో తొణికిసలాడే సంతృప్తి చూసిపోదామని వచ్చాను." అని బ్రెస్ట్ వరకూ కనిపించేంత సైజు అద్దం ఆమెకు, ఆమె కన్పించేట్టుగా పెట్టి అందించబోయాడు.

శాలిని ఆ అద్దంలో తన రూపాన్ని చూసుకుని చాలా ఆలస్యంగా గుర్తించి, ఆ స్థితిని తట్టుకోనలేక పెద్దగా గావుకేకపెట్టి స్పృహతప్పిపోయింది.

ఆ కేకకు ఆస్పత్రి సిబ్బంది పరుగెట్టుకొచ్చారు శాలిని వార్డుకు. స్పృహతప్పివున్న శాలినినిచూసి మూర్తిని మందలించారు.

ఇంత జరిగినా శాలినికి తిరిగి స్పృహ వచ్చిందాకావుండి ఆమె కళ్ళు తెరిచిన తరువాత "శాలినీ" అని ఆప్యాయంగా పల్కరించాడు.

ఇతని మాట విని గుర్తించి, భయంగా చూసింది.

"నువ్వెందుకు అంత భయంకరంగా కేకవేసావో తెలుసా?" అని అడిగాడు.

పాపం ఆమె నిలువు గుడ్లేసి పిచ్చిగా చూస్తూంది.

"నువ్వూ నిజమైన అసహ్యం అంటే ఏమిటో చూశావు. అందుకే భరించలేకపోయావు. అది సృష్టిలోని వేరే అసహ్యం కాదుగా" అని "ఆ కనపడ్డ అసహ్యానివి నువ్వే. నిజంగా నువ్వే. దేముడి తోడు నువ్వే" అని కసిగా నవ్వుతూ బయటికొచ్చాడు.

బయటకొచ్చి హాస్పిటల్లోనే పెద్దగా నవ్వాడు.

అలా ఆ వేళల్లా నవ్వుతూనే అనిర్వచనీయమైన ఆనందాన్ని పొందాడు.

ఆనందపు చివరి సీనులో ఉండగా,

శాలిని చనిపోయిందన్న వార్త తెల్సింది.

"నో. శాలిని ఈజ్ నాట్ డైడ్, ది అగ్లీనెస్ ఈజ్ డెడ్."

"అసహ్యం చచ్చిపోయింది. నిజంగా చచ్చిపోయింది" అని పొర్లిపొర్లి నవ్వాడు మూర్తి.

కళ్ళ వెంట నీరుకారేదాకా నవ్వి, కారెక్కాడు.

ఎక్కడా ఆగలేదు.

హైద్రాబాద్ వచ్చాడు.

ఆ రాత్రి జన్మదినమన్నంత హడావుడిగా చాలామంది మిత్రుల్ని ఇంటికి లంచ్‌కి పిలిచి పెద్ద పార్టీ ఇచ్చాడు. పార్టీ అయిపోయిం తరువాత, ఒంటరిగా కటికనేలపై పడుకుంటే శ్రీరంగపట్నం లోని గుడి అరుగు గుర్తుకొచ్చి, ప్రశాంతంగా నిద్రపట్టింది మూర్తికి.

ఆ నిద్రలో తనే ఇంద్రుడై రంభా, మేనకల్ని రాక్షస స్త్రీలుగా మార్చినట్టు. ఏమిటేమిటో.

తెల్లవారింది.

ఎంత హాయిగా ఉందో?

వేసే ప్రతి అడుగులోనూ సంతోషం. కనపడ్డ ప్రతి వస్తువులోనూ సౌందర్యం. ఎదురు పడ్డ ప్రతి వ్యక్తిలోనూ స్నేహ మాధుర్యం కనిపించసాగినయ్.

అసహ్యం చచ్చిపోయింది గనుక ఇంత హాయిగా ఉందనిపించింది మూర్తికి.

"ఐ లవ్ హర్, ఐ హేట్ హర్, ద డర్టీ డెవిల్ ఈజ్ డెడ్" అని గొణుక్కుంటూనే ఆఫీసుకొచ్చాడు మూర్తి. గోపాల పిళ్ళయి ఎదురొచ్చి విష్ చేశాడు నవ్వుతూ. అమాంతం కౌగలించుకుని ఉక్కిరిబిక్కిరి చేశాడు పిళ్ళైని. ఆశ్చర్యపడ్డాడు పిళ్ళయి. ఎందుకంటే ఊహించనంత ధనం వచ్చి కాళ్ళపై పడ్డనాడు కూడా మూర్తిలో ఇంత సంతోషాన్ని చూసి ఎరుగడు.

సరాసరి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

టైపిస్టు రోజా సంతకం కోసం ఫైలు పట్టుకొచ్చింది.

ఫైలుపై సంతకం పెట్టి రోజాను ప్రేమగాచూస్తూ "యు ఆర్ వెరీ బ్యూటిఫుల్ అండ్ టు స్మార్ట్, ఐలైక్ యు వెరీ మచ్" అని గట్టిగా ఆమెను వాటేసుకొని పెదిమలను చుంబించి బుగ్గ కొరికాడు మూర్తి.